కోదాడ రూరల్ : ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నూతనకల్‌లో రైతు భరోసా ఎగవేతపై రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తిలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మంత్రి తుమ్మల కుంటి సాకులు మానుకోవాలి
- మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 20 : ఆచరణకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి నట్టేట ముంచాడని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. రైతు భరోసా ఎగవేతపై మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మహాధర్నా నిర్వహించి, సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని, కేసీఆర్ పాలనలో తొమ్మిదేళ్లలో రైతుబంధు ఆపింది లేదన్నారు. రైతులు, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్లు ఎస్‌కే.తాహేర్‌పాషా, గండూరి కృపాకర్, మడిపల్లి విక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలం కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసి వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకట్‌రెడ్డి, బాణోతు సైదమ్మ, నాయకులు కోట నాయక్, మామిడి శ్రీనివాస్, బేత వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలోని మిర్యాలగూడ – కోదాడ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, రాపోలు నవీన్, పల్లెపంగ నాగరాజు, పోరెడ్డి బుచ్చిరెడ్డి, ఇంజమూరి రాములు, కోణతం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ– కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అయితే దిష్టిబొమ్మను దహనం చేయడానికి అనుమతులు లేవని ఎస్ఐ నరేశ్ కాలుతున్న దిష్టిబొమ్మను పక్కకు విసిరి వేయడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అనంతరం పార్టీ శ్రేణులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, మాజీ సర్పంచ్‌లు కర్నాటి నాగిరెడ్డి, మీసాల వెంకన్న, అధికార ప్రతినిధి రాంసైదులు, మాజీ ఎంపీటీసీలు శోభన్‌బాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఇందిరా చౌక్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్, నాయకులు కేఎల్ఎన్‌రెడ్డి, అబ్దుల్ నబి, అన్నెం కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పొట్ట కిరణ్‌కుమార్, దొంగల లక్ష్మీనారాయణ, గడిపూడి శ్రీకాంత్, అన్నెం అంజిరెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, ముత్తవరపు రమేశ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులుయాదవ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నూకల శ్రీనివాస్‌రెడ్డి, మద్ది మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు పాషా, గంగులు, పగడాల వెంకట్‌రెడ్డి, రంగయ్య పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల మహేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మారుతి ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కాసాని సతీశ్, పోలంపల్లి వెంకన్న పాల్గొన్నారు.

కోదాడ : పట్టణంలోని రంగా థియేటర్ ఎదుట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నయీం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్‌బాబు, చింతల నాగేశ్వర్ రావు, సంగిశెట్టి గోపాల్, చింతల లింగయ్య, షేక్ అబ్బు, బాఖర్, షేక్ అరీఫ్, కాసాని మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. పార్టీ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కినపల్లి జానకీరామాచారీ, అంబాల రాంబాబు, మాజీ ఎంపీపీ దొడ్డా సురేశ్‌బాబు, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు వీరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాలకవీడు : మండల కేంద్రంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యారెడ్ల సత్యనారాయణరెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, సైదులు, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల భద్రూనాయక్, నాయకులు లచ్చిరామ్ నాయక్, పచ్చిపాల అనిల్, రాజు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ చేసిన వారిలో మాజీ సర్పంచ్‌లు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, రామినేని కృష్ణయ్య, ధరావత్ భిక్షం, బానోతు లక్ష్మణ్, నాగేందర్, బిట్టు నాగేశ్వర్‌రావు, నాయకులు మీసాల లక్ష్మయ్య, యగడి మురళి, వీరబాబు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, దూపటి రవీందర్, మూల వెంకట్‌రెడ్డి, యాకూబ్, సురేందర్, ప్రవీణ్, షకీల్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో చేపట్టిన నిరసన ర్యాలీలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పరమేశ్, మాజీ సర్పంచ్‌లు తింగారెడ్డి, బాబు, మాజీ ఎంపీటీసీ లింగరాజు నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై చేసిన నిరసనలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ, మల్లెపాక రాములు, గాజుల యాదగిరి, లకావత్ యాకూనాయక్, దశరథ, చింతకుంట్ల మనోజ్, కోతి యాకన్న, బొంకూరి మల్లేశ్ పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, నాయకులు చంద్రమౌళి, కూరం వెంకన్న, కసగాని అంజయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, రావుల వెంకన్న, వడ్డాణం మధుసూదన్, దామెర్ల వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ వేర్వేరుగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడారి నరేశ్, వెంకన్న, కిరణ్, రవీందర్, గంగయ్య, యుగేంధర్ పాల్గొన్నారు.

అర్వపల్లిలో మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

అర్వపల్లి : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిరసన

హుజూర్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు , రైతులు

నడిగూడెంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మఠంపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గరిడేపల్లిలో కాలుతున్న సీఎం రేవంత్‌రెడ్డి దిష్టబొమ్మను పక్కకు విసురుతున్న ఎస్ఐ నరేశ్

మోతెలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడలో రంగా థియేటర్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అనంతగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం

పాలకవీడులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన

చివ్వెంల : సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం బీఆర్ఎస్ శ్రేణులు

పెన్‌పహాడ్‌లో..

నాగారంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

మద్దిరాల : మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

భీమన వినయ్ (ఫైల్)

పాలకవీడు/చిలుకూరు, అక్టోబర్ 20 : మండలంలోని సజ్జపురం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి కళాశాలలో ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భీమన శేఖర్‌కు ఇద్దరు కుమారులు కాగా పెద్దకుమారుడు వినయ్(16) చిలుకూరు మండల పరిధిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో హాస్టల్‌లో ఉంటూ ఇంటర్మీయట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికొచ్చిన వినయ్‌ను అతడి మేనమామ ఆదివారం కళాశాలలో వదలడానికి వెళ్లాడు. ఈ క్రమంలో సెలవులకు ముందు పెట్టిన పరీక్షల్లో వినయ్‌కి తక్కువ మార్కులు వచ్చాయని కళాశాల సిబ్బంది విద్యార్థి ముందే మేనమామకు చెప్పారు. దీంతో అవమానంగా భావించిన వినయ్ ఆదివారం మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో హాస్టల్ గదిలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం వరకు గ్రామంలో అందరితో కలిసి మెలిసి తిరిగిన వినయ్, ఆత్మహత్య చేసుకోవడంతో సజ్జపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు చిలుకూరు ఎస్ఐ రాంబాబు గౌడ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | రామన్నపేట : 9182777638

లక్ష్మమ్మకు నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు

లక్ష్మమ్మకు పలువురు ప్రముఖుల నివాళి

చిట్యాల, అక్టోబర్ 20 : సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం చిట్యాలలోని వీజీఎస్ ఫంక్షన్‌హాల్లో ఆమె దశదినకర్మ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, సంద్యాల నర్సింహారెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, జి. నాగయ్య, టి.సాగర్, చెరుకు సుధాకర్, దైద రవీందర్, అరుణాజ్యోతి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎండీ జహంగీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, కల్లూరి మల్లేశం, బొంతల చంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

నల్లగొండలో రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన

వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 20 : నల్లగొండ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శనను ఆదివారం అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని సూచించారు. ఈ ప్రదర్శనలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి చీరలు, గద్వాల్ చీరలు, నారాయణపేట్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రకాల నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వస్త్ర ప్రదర్శన వచ్చే నెల 2 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట చేనేత, జౌళి శాఖ ఏడీ పి.వెంకటేశం పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న డీసీఎం

- రెండు ఆవులు, ఏడు ఎద్దులు మృతి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 : అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం ఆగిఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ఘటన నార్కట్‌పల్లి పట్టణ సమీపంలో 65వ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు 40 పశువులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం అతివేగంగా వెళుతూ నార్కట్‌పల్లి సమీపంలోని పూజిత హోటల్ వద్ద ఆగిఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. డీసీఎంలో 9 ఆవులు, 31 ఎద్దులు ఉండగా.. రెండు ఆవులు, 7 ఎద్దులు మృతి చెందాయి. మిగిలిన వాటికి గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పశువులను మిర్యాలగూడలోని గోశాలకు తరలించారు. ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్‌తో పాటు ఇద్దరు కూలీలకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక కామినేని దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

మిర్యాలగూడ, అక్టోబర్ 20: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం స్థానిక కైరలీ పాఠశాలలో పట్టణంలో జన యేత్రి ఫౌండేషన్, షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని, బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మునీర్‌అహ్మద్‌షరీఫ్, షీటీఎం ఎస్ఐ నరేశ్, ఏఎస్ఐ భిక్షం, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, వెంకట్‌రామ్, పల్లె కిశోర్‌కుమార్, షేక్ అహ్మద్, బాలాజీ, జాకీర్, శ్రీధర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, రహీంఖాన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గురుకుల విద్యార్థిని మృతి

నీలగిరి, అక్టోబర్ 20 : నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మిర్యాలగూడ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఆర్. శిరీష ఆదివారం ఉదయం మృతి చెందింది. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సాత్‌తండాకు చెందిన శిరిష పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. దసరా సెలవులకు వెళ్లి ఈ నెల 18న పాఠశాలకు వచ్చింది. అదేరోజు సాయంత్రం కండ్లు తిరుగుతున్నాయని చెప్పడంతో పాఠశాలలో ఉన్న ఏఎన్ఎం ఆమెను ప్రశ్నించగా తాను ఇంటివద్ద పురుగుల మందు తాగి వచ్చినట్లు చెప్పడంతో ఆమె ప్రథమ చికిత్స చేసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో నల్లగొండలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మృతిచెందింది.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

హాలియా, అక్టోబర్ 20 : అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కందుల పున్నయ్య కుమారుడు రామ్మోహన్‌రావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గ్రామానికి వెళ్లి రామ్మోహన్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

శాలిగౌరారం, అక్టోబర్ 20 : తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి బంగారు నగలు ఎత్తుకెళ్లిన ఘటన మండలంలోని ఆకారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం..ఆకారం గ్రామానికి చెందిన కాపర్తి ఏసురత్నం ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి తమ వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. పొలం పనులకు వెళ్లే హడావిడిలో ఇంటి వెనక తలుపునకు లోపలి నుంచి గడియ పెట్టడం మర్చిపోయాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుక తలుపు నుంచి లోపలికి ప్రవేశించారు. బీరువాలోని 9.5 తులాల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి పట్టీలు ఎత్తుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదుచేసిన బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు,అక్టోబర్ 20 : మండలంలోని గుండ్లోరిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నుంచి గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గతంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలు పరిశీలించి.. కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 20 : మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శివారులో సర్వే నంబర్ 175లో ప్రభుత్వ అసైన్డ్ భూమిలో దళితులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ మొక్కలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు తోడేటి పూలమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం వారు పోలీసులకు ఫిర్యాదు చేసి మాట్లాడారు. పూలమ్మ ఫౌతి వారసత్వం కింద ప్రభుత్వ అసైన్డ్ భూమిని పట్టా చేయగా ఆమె నలుగురు కుమారులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొందరు ఈ భూమిపై కన్ను వేసి తరచూ పంటలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో ప్రజాపాలనలో సబ్సిడీ కింద 60 ఆయిల్‌పామ్ మొక్కలను ఇవ్వగా వాటిని సాగు చేసుకుంటున్నామని, ఒక నెల 15 రోజుల మొక్కలను శనివారం రాత్రి ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకు ముందు కూడా పలుమార్లు పంట ధ్వంసమయ్యిందని, పోలీసులు సమగ్ర విచారణ జరిపి మరోసారి పంట ధ్వంసం చేయకుండా కాపాడాలని కోరారు.